News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :126 | ఖమ్మం | సోమవారం, జూన్ 15, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# అప్రమత్తం చేసినా పట్టించుకోరా..?

**అధికారుల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం**

**హైదరాబాద్‌లో ఇటీవలి వర్షం ఇబ్బందులపై సమీక్ష**

**మళ్లీ ట్రాఫిక్ స్తంభిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

ఇటీవల కురిసిన వర్షానికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అస్తవ్యస్తం కావడానికి దారితీసిన పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే తట్టుకోవడానికి సిద్ధంగా ఉండాలని ముందుగానే సమీక్ష నిర్వహించి హెచ్చరించినప్పటికీ వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. వర్షం కురిసిన రోజు ఎవరెవరు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించారు.. ఎవరెవరు ఆఫీసుకే పరిమితం అయ్యారో విచారించి నివేదిక సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్, సీఎస్ రామకృష్ణారావులను సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఆదివారమిక్కడ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**1వ తేదీనే సమీక్ష నిర్వహించినా..**

ఈ నెల 9న వర్షం కురిసినప్పుడు సైబరాబాద్ ప్రాంతంతోపాటు అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని.. పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయలేదని సీఎం పేర్కొన్నారు. వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని ఊహించే ఈ నెల 1వ తేదీన నిర్వహించిన సమావేశంలో అప్రమత్తం చేశానని.. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ రోజు సీనియర్ అధికారులు సహా ఎవరెవరు రోడ్లపైకి వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారు..? ఎవరెవరు రాలేదన్న దానిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని.. మరోసారి ఇలాంటి పరిస్థితి తలెత్తితే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలకు ఆదేశాలు జారీ చేశారు. అలాంటి సందర్భాల్లో అన్ని ప్రభుత్వ శాఖలు కలిసి పనిచేయాలని.. మున్సిపల్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలితోపాటు పోలీసులు కూడా

వివరాలు 2లో..

# సర్‌పై అప్రమత్తత అవసరం

**కాంగ్రెస్ ఓట్లను తొలగించే ప్రమాదముంది**

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల(బీఎల్‌ఏ) శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. భాజపా ప్రభుత్వం సర్ పేరుతో ఓటరు జాబితా ప్రక్షాళన చేసేందుకు నిర్ణయించిందని...ఈ ప్రక్రియలో కాంగ్రెస్ ఓటర్ల పేర్లను తొలగించే ప్రమాదం

వివరాలు 2లో..

# మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం

**50 శాతం నిధులివ్వడానికి కేంద్రం సిద్ధం**


**ఈ అంశంపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరం**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

కేంద్ర ప్రభుత్వం మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని 50 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా భాజపా ఎంపీలు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.



వివరాలు 2లో..



# పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

**రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన**

- పల్నాడు జిల్లాలో కృష్ణా నదిలో పడవ బోల్తా
- ప్రమాదంలో నలుగురు మృతి, ఆరుగురు సురక్షితం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- సంఘటనపై ఉన్నత స్థాయి విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశం

పల్నాడు జిల్లా కోనూరు సమీపంలో కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన, ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.దఈ ప్రమాదంపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులతో కూడిన బృందంతో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సీఎం ఆదేశించారు.

వివరాలు 2లో..

# కేసీఆర్ ప్రతి సంక్షేమ పథకం వెనక ఓ విజన్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తీసుకొచ్చిన ప్రతి సంక్షేమ పథకం వెనక ఓ విజన్ ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం (జూన్ 14) హరీష్ రావు హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పోవాలే కేసీఆర్ రావాలని జనం అంటున్నారని అన్నారు. సమాజంలో



వివరాలు 2లో..

# మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే



వివరాలు 2లో..

- మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు
- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

# అమెరికా సేవకుడిలా మోదీ



దిల్లీ: ఒమన్ తీరంలో భారత నావికుల మృతిపై విచారం వ్యక్తం చేయకపోగా, భారత్‌ను ఉద్దేశించి అమెరికా హెచ్చరికలు జారీ చేయడాన్ని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు.

వివరాలు 2లో..

# సర్‌పై అప్రమత్తత అవసరం

- మొదటి పేజి తరువాయి

పొంచి ఉందన్నారు. సోషల్ మీడియా పేరుతో భాజపా ప్రభుత్వం ఆధునిక ఏఐ సాంకేతికతను వినియోగించి పేరున్న నాయకుల నియోజకవర్గాల్లో ఓటర్లను భారీగా తొలగించే కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. ఉదాహరణకు తన పేరు గాని, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పేరులో చిన్న తప్పు ఉన్నా ఓటరు జాబితాలో పక్కకు పెట్టే అవకాశం ఉందన్నారు. సరైన ధ్రువపత్రాలు సమర్పిస్తే పరిశీలించి జాబితాలో చేర్చుతారన్నారు. ఇలాంటి పరిస్థితిలో సాధారణ పౌరుడు ఓటు కోల్పోతే తిరిగి నమోదు చేసుకునేందుకు కష్టంగా ఉంటుందన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకుంటే దేశ పౌరసత్వం కోల్పోయే ప్రమాదముందని వ్యాఖ్యానించారు. సర్ సర్వే సమయంలో ఇళ్లకు తాళం వేసి ఉంటే జాబితాలో వారి పేర్లు తొలగించేలా కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు ఇంటింటికి తిరిగి ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలన్నారు.

**సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం..**

భారాస నేతలు సింగరేణి కార్మికుల శ్రమను, ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడితే క్షమించబోమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సింగరేణితోనే ముడిపడి ఉందని వ్యాఖ్యానించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఆయన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి సందర్శించారు. ప్రజా ప్రభుత్వం నిజాలే చెబుతుందని..అందుకే ఈ ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థను అన్ని రంగాల్లో కాపాడుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. భారాస నాయకులు తమ స్వార్థం కోసం కంపెనీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇతర పార్టీ నేతలు సొంత రాజకీయ ప్రయోజనాల కోసం సంస్థను వాడుకోవడం సరికాదన్నారు. కంపెనీలో ప్రతి అంశం పారదర్శకంగా జరుగుతుందని, అవకతవకలకు తావులేదన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రీజియన్‌లోని జీఎంలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# అప్రమత్తం చేసినా పట్టించుకోరా..?

- మొదటి పేజి తరువాయి

క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని.. అవసరమైతే తాను కూడా వస్తానన్నారు.

వర్షం కురిసినప్పుడు నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్ స్తంభించే ప్రాంతాల డేటా ఆధారంగా పనిచేయాలని.. విద్యుత్ శాఖ పూర్తిగా సన్నద్ధం కావాలన్నారు. ఇకపై వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని.. మానవ తప్పిదాలతో సమస్యలు ఉత్పన్నమైతే సహించనని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలో తక్షణమే ఖాళీలు భర్తీ చేయాలని సీఎం ఆదేశించారు. చెట్లు కూలడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపైనా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి సమయాల్లో విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని, అవసరమైతే మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, సీఎస్ రామకృష్ణారావు, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పోలీసు కమిషనర్లు సజ్జనర్, రమేశ్, సుమతి, తరుణ్ జోషి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మున్సిపల్ కమిషనర్లు ఆర్వీ కర్ణన్, వినయ్ కృష్ణారెడ్డి, సృజన, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రతి సంక్షేమ పథకం వెనక ఓ విజన్

- మొదటి పేజి తరువాయి

సామాజిక రుగ్మతలను దూరం చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. చట్టాలు, పోలీసులు చేయలేని పనిని కళ్యాణలక్ష్మితో కేసీఆర్ చేశారని.. కళ్యాణ లక్ష్మీతో బాల్య వివాహాలు ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలపై రెండున్నర ఏళ్లుగా అవిశ్రాంతంగా కొట్లాడుతున్నామని అన్నారు. కార్యకర్తల అండదండలతోనే హైడ్రాలాంటి అరాచకాలపై పోరాడుతున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇప్పటినుంచే పార్టీ గెలుపు కోసం పని చేయాలని.. తెలంగాణలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానేని అన్నారు.

# మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల సమయంలో రాహుల్, సోనియా, ప్రియాంకాగాంధీలు ఇచ్చిన హామీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు ఓట్లు వేశారని, రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆదివారం హైదరాబాద్ అంబర్‌పేటలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ భాజపా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 55 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని, అందుకు నిధులు అందిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరవాసులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.13 లక్షల కోట్లకు పైగా సహాయం, ప్రాజెక్టులను అందించిందన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందనే అంశంపై రేవంత్‌రెడ్డిని బహిరంగ చర్చకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఇతరుల రాజీనామాలు కోరే రేవంత్‌రెడ్డి ఒక రోజు వర్షానికే నగరంలో ప్రాణనష్టం సంభవించిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మున్సిపల్ మంత్రిగా వైఫల్యం చెందిన ఆయనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని వారిది ఒక్కటే ఎజెండా అని ఆరోపించారు. ఎంపీ డా.కె.లక్ష్మణ్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రమేశ్‌యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సేవకుడిలా మోదీ

- మొదటి పేజి తరువాయి

'ముగ్గురు భారతీయుల మృతిపై కనీసం క్షమాపణలు చెప్పని అమెరికా.. తన సైనిక ఆదేశాలను తక్షణమే పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనలను తాము సహించబోమని అంటోంది. సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా.. కానీ ప్రధాని మోదీ విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారు. రాజీ పడ్డ వ్యక్తి భారత గౌరవాన్ని కాపాడలేరు. లోపభూయిష్టమైన ప్రధాని పాలనలో, భారతీయుడిగా ఉండటం అంటే దయనీయమైన దుస్థితిని ఎదుర్కోవడమే' అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో అభిప్రాయపడ్డారు. 'భారతీయ నావికులు చనిపోయి మూడు రోజులు గడిచినా.. వారి మృతిపై కనీసం ఒక సంతాప సందేశంగానీ, బహిరంగ ప్రకటనగానీ మోదీ నుంచి రాలేదు. దేశ ప్రతిష్ఠను, సార్వభౌమాధికారాన్ని మీరు ఎంతగా దిగజార్చారో చెప్పడానికి ఇప్పుడు ప్రత్యేక సాక్ష్యాలు అవసరం లేదు. జాతీయ ప్రయోజనాలను కేంద్రం రోజువారీగా తాకట్టు పెడుతోంది. 'విశ్వగురు' అనే ప్రచారంతో నిజాలను కప్పిపుచ్చుతోంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎక్స్ వేదికగా

## పడవ ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

### రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

- మొదటి పేజి తరువాయి

సహాయక చర్యలు, తదుపరి కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతను విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్, సమాచార శాఖ డైరెక్టర్ విశ్వనాథ్, జిల్లా కలెక్టర్‌కు అప్పగించారు. పడవలో ప్రయాణిస్తున్న మిగతా ఆరుగురు సురక్షితంగా ఉన్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.ద

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు..



:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల (జూన్ 15, 16) పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) ఆయనకు అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు రాక గురించి తెలుసుకున్న తెలుగు ఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. ముఖ్యమంత్రి పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ సందడి చేశారు. వారి ఆప్యాయతకు స్పందించిన చంద్రబాబు, ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారితో కలిసి ఫోటోలు దిగారు.

ఈ సందర్భంగా చంద్రబాబు తనను కలవడానికి వచ్చిన తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. "నాకు, నా బృందానికి ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు మీ కుటుంబాలతో కలిసి వచ్చి చూపిన ప్రేమ, ఆప్యాయత నాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. మీ అందరితో మాట్లాడటం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. మీలో ప్రతి ఒక్కరి మద్దతును ఎప్పటికీ మరువలేను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు సింగపూర్‌లో జరగనున్న పలు అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

## ప్రపంచంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉండే దేశం ఇదే!

- ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగ రేటుతో ఎస్వాటిని మొదటి స్థానం
- దాదాపు 37 శాతానికి చేరిన నిరుద్యోగంతో ఆఫ్రికా దేశం అల్లాడుతోంది
- జాబితాలో దక్షిణాఫ్రికా రెండో స్థానం, అక్కడ 32 శాతానికి పైనే నిరుద్యోగం
- ఆర్థిక వైవిధ్యం లేకపోవడమే ప్రధాన కారణమని నిపుణుల విశ్లేషణ
- భారత్‌లో యువతలో నిరుద్యోగం అధికంగా ఉన్నట్లు నివేదికలు

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తీవ్రమైన నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నాయి. తాజాగా విడుదలైన అంతర్జాతీయ గణాంకాల ప్రకారం, ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగ రేటు ఆఫ్రికాలోని చిన్న దేశమైన ఎస్వాటినిలో నమోదైంది. గతంలో స్వాజిలాండ్‌గా పిలువబడిన ఈ దేశంలో నిరుద్యోగ రేటు సుమారు 34 శాతం నుంచి 37 శాతం మధ్య ఉన్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. ఈ జాబితాలో ఎస్వాటిని తర్వాత దక్షిణాఫ్రికా నిలుస్తోంది. అక్కడ నిరుద్యోగ రేటు 32 శాతం దాటి ఆందోళన కలిగిస్తోంది.అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థల డేటా ప్రకారం, అనేక దేశాల్లో ఆర్థిక వ్యవస్థాపరమైన సమస్యల కారణంగా నిరుద్యోగం పెరుగుతోంది. ముఖ్యంగా ఆఫ్రికాలోని పలు దేశాల్లో పారిశ్రామిక వైవిధ్యం కొరవడటం, కొత్త ఉద్యోగాల కల్పన మందగించడం, ఆర్థిక పరిమితులు వంటివి ఈ దుస్థితికి కారణమవుతున్నాయి.

**ఆఫ్రికా దేశాల్లో తీవ్ర సంక్షోభం**

భూ పరివేష్టిత దేశమైన ఎస్వాటినిలో ఆర్థిక వ్యవస్థ కేవలం కొన్ని రంగాలకే పరిమితం కావడం, శ్రామిక శక్తిలోకి కొత్తగా ప్రవేశిస్తున్న యువతకు తగినన్ని ఉద్యోగాలు కల్పించలేకపోవడం వంటి కారణాలతో నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరింది. 2026 మొదటి త్రైమాసికం నాటికి దక్షిణాఫ్రికాలో అధికారిక నిరుద్యోగ రేటు 32.7 శాతంగా నమోదైంది. అయితే, ఉద్యోగ ప్రయత్నాలు విరమించుకున్న వారిని కూడా కలిపితే ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇదే ప్రాంతంలోని జిబౌటి, బోట్స్వానా వంటి దేశాల్లోనూ నిరుద్యోగం 20 శాతం నుంచి 26 శాతానికి పైగానే ఉంది. అంతర్గత అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న సుడాన్‌లో భవిష్యత్తులో నిరుద్యోగం 60 శాతం దాటవచ్చని కొన్ని అంచనాలు ఉన్నప్పటికీ, ఆ డేటా విశ్వసనీయతపై సందేహాలున్నాయి.

**భారత్ పరిస్థితి ఏంటి?**

ఈ దేశాలతో పోలిస్తే భారతదేశంలో మొత్తం నిరుద్యోగ రేటు తక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడ మరో తీవ్రమైన సమస్య నెలకొంది. దేశంలో ఉన్న నిరుద్యోగుల్లో దాదాపు 83 శాతం మంది 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న యువతే కావడం గమనార్హం. ఉన్నత చదువులు చదివిన యువతకు సైతం సరైన ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారుతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ దేశాల్లో నైపుణ్యాల కొరత, సంప్రదాయ రంగాలపైనే ఆధారపడటం, కరోనా మహమ్మారి తర్వాత ఆర్థిక వ్యవస్థలు నెమ్మదిగా కోలుకోవడం వంటివి అధిక నిరుద్యోగానికి దారితీస్తున్నాయి. అయితే, ఒక్కో దేశం నిరుద్యోగాన్ని ఒక్కో పద్ధతిలో లెక్కిస్తున్నందున, దేశాల మధ్య కచ్చితమైన పోలిక సవాలుగా మారింది. అయినప్పటికీ, ఎస్వాటిని, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరిందన్నది స్పష్టమవుతోంది.

## ఒంటరి చిన్నారి భవ్యశ్రీకి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**సీకే న్యూస్ ప్రతినిధి:** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుమార్తె భవ్యశ్రీ ఒంటరిగా మిగిలింది. ఈ విషయం తెలుసుకున్న పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పదో తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుతూ చిన్నారికి అండగా నిలిచారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు రేణుక కుటుంబానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు కలిసి రూ.50 వేల నిధులను సమీకరించి భవ్యశ్రీకి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ మొత్తాన్ని భవ్యశ్రీ పేరుపై బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేయాలని నిర్ణయించారు.

అలాగే భవిష్యత్తులో భవ్యశ్రీ విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చి చిన్నారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాచల దేవస్థానంలో మతపర పోస్టుల భర్తీకి రాత, మౌఖిక పరీక్షలు నిర్వహణ.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14,** భద్రాచల దేవస్థానంలో ఖాళీగా ఉన్న వివిధ హోదాల్లోని మతపర పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా, కమిషనర్ ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ జారీ చేసి వచ్చిన దరఖాస్తుదారులకు ఈరోజు హైదరాబాద్ కాచిగూడలోని తుల్జా భవన్ ధర్మశాలలో రాత మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు.

భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం

అదనపు కమిషనర్ సమక్షంలో, చీఫ్ ఎగ్జామినర్ మరియు ఆయా పోస్టుల కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో,

ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సజావుగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్, చీఫ్ ఎగ్జామినర్, కమిటీ సభ్యులు మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో స్వల్ప భూకంపం.. భయాందోళనలో ప్రజలు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. రాత్రి 2:26 గంటల సమయంలో వచ్చిన ఈ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.8గా నమోదైనట్లు సమాచారం. భూకంప కేంద్రం రాజమండ్రికి వాయువ్య దిశగా సుమారు 111 కిలోమీటర్ల దూరంలో, భద్రాద్రి కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు.

కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో కొద్ది సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

అయితే ఈ స్వల్ప భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భూకంపం సమాచారం వెలుగులోకి రావడంతో స్థానికులు సామాజిక మాధ్యమాల ద్వారా తమ అనుభవాలను పంచుకుంటున్నారు.

# ధర్మసాగర్ లో ఆదాం శాంతమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య ఆరోగ్య రక్తదాన శిబిరం ,చైర్మన్ గంగారపు అజయ్ ఆదాం.





**సీకే న్యూస్ జూన్ 14 ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ లో కొలంబో మెడికల్ కాలేజీ సైన్స్ మెడికేర్ హాస్పటల్ వారి సహకారంతో గంగారపు ఆదాం శాంతమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య ఆరోగ్యం, రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెడికేర్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ చిన్నప్ప, మెడికేర్ అసిస్టెంట్ రెవరెండ్ ఫాదర్ సంజయ్ హాజరైనారు.

ధర్మసాగర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రెవరెండ్ ఫాదర్ చిన్నప్ప ,రెవరెండ్ ఫాదర్ సంజయ్ మాట్లాడుతూ ధర్మసాగర్ లో గంగారపు ఆదాం శాంతమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంత మంచి మెగా ఉచిత వైద్య ఆరోగ్య రక్తదాన శిబిరం ఏర్పరచడం ఎంతో శుభ పరిణామం. తండ్రి అడుగుజాడల్లో నడిచి తండ్రి పేరు మీద ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందదాయకం, ఇటువంటి కుమారుని ఆదాం ,శాంతమ్మ లకు పుత్రుడుగా జన్మించడం ఎంతో అదృష్టం, తన తండ్రి సమాజానికి ఎన్నో మేలులు చేసిన తన తండ్రి అడుగు జాడల్లో నడవడం చాలామంది కుమారులు తక్కువ ఈ లోకంలో ఆదామ్ లేకపోయినా తండ్రిని గుర్తు చేస్తూ ఇదివరకు చేసినటువంటి మంచి కార్యములను ముందు పెట్టి అటువంటి కార్యక్రమాలు సమాజానికి చేయాలన్నటువంటి సంకల్పం అజయ్ ఎంతో రుణపడి ఉన్నారని ,ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజానికి ,సంఘానికి, ఎంతో మేలు చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను, భగవంతుడు ఆదామ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవాతి దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము. తదనంతరం ఫౌండేషన్ చైర్మన్ అజయ్ ఆదామ్ మాట్లాడుతూ నేను చేసినటువంటి ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామ ప్రజలు అందరూ వైద్యం చేయించుకోవాలని, బాగుపడాలని, మా నాన్న ఆత్మకు శాంతి చేకూరాలని, మీరందరూ ప్రతిరోజు ఆశీర్వదించాలని కోరారు. తదనంతరం,రెవరెండ్ ఫాదర్ చిన్నపరెడ్డి, ఫాదర్ సంజయ్, ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియ లను శాలువాతో చైర్మన్ అజయ్ ఆదాం సన్మానించినారు., ఈ మెగా వైద్య ఆరోగ్యం శిబిరంలో ధర్మసాగర్ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ కంటిచూపుకు సంబంధించినటువంటి వైద్యం, నరాల బలహీనత, వివిధ రోగాలకు సంబంధించినటువంటి శాస్త్ర చికిత్సలు చేస్తూ మందులు సూచనలు వైద్యులు ఎలా వాడాలో తెలియపరిచినారు. రక్తదాన శిబిరాన్ని కూడా ప్రారంభించి ఆ రక్తదానం ఇచ్చినటువంటి వారందరికీ సర్టిఫికెట్లను రెవరెండ్ ఫాదర్ చిన్నపరెడ్డి, రెవరెండ్ ఫాదర్ సంజయ్, చైర్మన్ అజయ్ చేతుల మీదగా రక్తదానం చేసిన వంటి యువతి, యువకులకు అందించినారు. ఈ కార్యక్రమంలో పునీత అంతోని వారి దేవాలయం ధర్మసాగర్ రెవరెండ్ ఫాదర్ జోజి బాబు, ఫౌండేషన్ వైస్ చైర్మన్ బి విజయ, ఫౌండేషన్ సెక్రెటరీ జె అనురాగ్, పాస్టర్ గంగారపు కమలాకర్ ,సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు ,యువతీ యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14,** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# నాగులవంచ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సమీకృత బాలుర వసతి గృహం, నాగులవంచలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఓసీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు మూడవ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులను కోరారు.

వసతి గృహంలో చేరిన విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహార భోజనం, నాలుగు జతల దుస్తులు, నోట్‌బుక్స్, పదో తరగతి స్టడీ మెటీరియల్, బ్లాంకెట్, కార్పెట్, స్వెటర్, బ్లాక్ షూ, స్పోర్ట్స్ షూ, స్కూల్ బ్యాగ్, ప్లేట్, గ్లాస్, ట్రంక్ బాక్స్ వంటి సౌకర్యాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏడవ తరగతి వరకు విద్యార్థులకు నెలకు రూ.150, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.200 చొప్పున సబ్బుల ఖర్చుల నిమిత్తం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

అదనంగా లైబ్రరీ, క్రీడా సామగ్రి, ప్రతినెల వైద్య పరీక్షలు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ట్యూటర్ల సేవలు, విద్యార్థుల నిద్ర కోసం మంచాలు వంటి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.

గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్న ఆయన, తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహంలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

అడ్మిషన్లకు సంబంధించిన వివరాల కోసం: 9440581134 నంబర్‌ను సంప్రదించాలని వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు సూచించారు.

## నా సిరా చుక్కలు అక్షరాలుగా మారి, ప్రజల బాధలకు గొంతుక అవుతాయి.

**జూన్ 14 (సీ కే న్యూస్) చేగుంట**

- నా కలం కదిలితే సమస్యలు వెలుగులోకి వస్తాయి, నిజాలు నలుదిశలా వినిపిస్తాయి.
- నా ప్రతి అక్షరం అన్యాయంపై యుద్ధం చేసే ఆయుధం.
- సమాజం నిద్రలో ఉన్నప్పుడు నా కలం మేలుకొలుపు గంటగా మోగుతుంది.
- ప్రజా సమస్యలే నా కథనాలకు ప్రాణం, నిజాలే నా వార్తలకు బలం
- నా సిరా చుక్కలు అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించే ప్రజాస్వామ్య స్వరం
- కనిపించని కన్నీటిని ప్రపంచానికి చూపించేది నా కలం
- నిజం కోసం రాసే ప్రతి అక్షరం సమాజ మార్పుకు నాంది
- నా కలం అమ్ముడుపోదు, అది ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుంది
- ప్రజల గుండె చప్పుడే నా వార్తలకు మూలం
- అక్షరాలను ఆయుధాలుగా మలిచి అన్యాయంపై పోరాడటమే నా ధ్యేయం
- నా కథనం కేవలం వార్త కాదు, మార్పు కోసం చేసే ఉద్యమం
- సిరా చుక్కలతో సమాజానికి అద్దం పట్టడమే నా బాధ్యత

నిజాన్ని నిర్భయంగా రాయడం నా వృత్తి కాదు, నా నిబద్ధత

- నా కలం ప్రశ్నిస్తే అధికార యంత్రాంగం సమాధానం చెప్పాల్సిందే
- ప్రజల పక్షాన నిలిచే అక్షరాలే చరిత్రను రాస్తాయి
- అణగారిన వారి ఆవేదనకు నా కలమే వేదిక
- నా సిరా చుక్కలు నిశ్శబ్దాన్ని ఛేదించి న్యాయానికి దారి చూపిస్తాయి
- వార్త రాయడం కాదు, వాస్తవాన్ని వెలికితీయడమే నా లక్ష్యం
- నిజం కోసం సాగిన కలం ప్రయాణం ఎన్నటికీ ఆగదు
- నా శిరా చుక్కల హరివిల్లు ప్రజల ఆశలకు రంగులు అద్దుతుంది.
- నా కలం పోరాటం న్యాయం గెలిచే వరకు కొనసాగుతుంది.

**కొండి శ్రీనివాస్ చేగుంట....జర్నలిస్ట్**

## దశదినకర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మండల పార్టీ అధ్యక్షులు త్రిపురశీ అంజన్ రెడ్డి



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గానుగుబండ గ్రామంలో జరిగిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం వెంకట్ రెడ్డి దశదినకర్మ లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురశీఅంజన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గుర్రం వెంకటరెడ్డి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని మాజీ ఎంపీటీసీగా గ్రామ సీనియర్ నాయకులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు పని చేశారని వారి హఠాత్తు మరణం కాంగ్రెస్ పార్టీకి చాలా తీరని లోటు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు సర్పంచ్ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేయండి మరొకరి ప్రాణాన్ని కాపాడండి

| గ్రామ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్



**నేరేడుచర్ల సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్** గుగులోతు రక్తదానం చేయండి మరొకరి ప్రాణాన్ని కాపాడండి అని గ్రామ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ అన్నారు రక్తదాన కార్యక్రమం రోజు గనుక జన మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసి రక్తదాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మరొకరి ప్రాణాన్ని కాపాడాలని రక్తదానం చాలా విలువైనదని మనం చేసే రక్తదానం మరొకరి ప్రాణానికి కాపాడుతుందని వారు అన్నారు

# సిరి ట్రావెల్స్ యజమాని ఇంటి ముందు మృతదేహంతో ధర్నా?

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 14,** భద్రాచలానికి చెందిన సన్నీ అనే డ్రైవర్ మొండికుంట ప్రాంతంలో యాక్సిడెంట్ జరిగి శనివారం మరణించగా... మృతదేహాన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.. సన్నీ అనే వ్యక్తి సిరి ట్రావెల్స్ లో చాలా కాలం నుంచి పర్మినెంట్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు... సిరి ట్రావెల్స్ యజమాని కనీసం స్పందించకుండా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సన్నీ కుటుంబ సభ్యులు భద్రాచలం ఐటిడిఏ రోడ్డు రూప స్కూల్ ప్రక్కన సిరి ట్రావెల్స్ యజమాని ఇంటి ముందు మృతదేహంతో ధర్నా చేపట్టారు... న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## 16వ వార్డ్ కౌన్సిలర్ గారు స్పందించగలరు



**జోగులాంబ గద్వాల జిల్లా సి కె న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్**

మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం ప్రధాన రహదారిపై గుంత తవ్వి మరిచిన అధికారులు

పైప్ లైన్ వేయకుండానే గుంత తవ్వి అదమమర్చారు

వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

వాహనా దారులు, మరియు ఆటోలు మరియు సైకిల్ పై వెళ్తున్న చిన్న పిల్లలు కింద పడడం జరుగుతున్నది

గద్వాల పట్టణం:- గద్వాల పట్టణ కేంద్రంలోని 16వ వార్డు ఉన్న నవరంగ్ టాకిష్ వెళ్లే ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్ వేయడం కోసం రోడ్డును తవ్వేశారు. కానీ పైప్ లైన్ వేయలేదు గుంత పూడ్చలేదు. ఆ రోడ్డుపై ఆ గుంత ఉండటంతో వాహనదారులు భయభ్రాంతులకు గురై కింద పడిపోతున్నారు. సైకిల్ లపై వెళ్తున్న విద్యార్థులు కూడా కింద పడడం జరుగుతున్నది. కావున 16వ వార్డ్ కౌన్సిలర్ గారు స్పందించి.. వచ్చిపోయే వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలుగా మిషన్ భగీరథ పైప్లైన్ వేసి త్వరగా రోడ్డును పూడ్చాలని వాహనదారులు కోరుకుంటున్నారు లేకపోతే ఆ రోడ్డుని పూర్తిగా మట్టి వేసి కప్పి పైప్లైన్ వేసేటప్పుడు మరి మట్టిని తొలగించి పైప్లైన్ వేయగలరని కాలనీవాసులు మరియు వాహనదారులు కౌన్సిలర్ గారిని కోరుకుంటున్నారు.

## వలిగొండ మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గొడ్డేటి సత్యం యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక.

- ఉపాధ్యక్షులుగా వడ్డెమాన్ దేవేందర్. పెద్ద బోయిన చంద్రకళ శ్రీనివాస్.
- కార్యదర్శులుగా అంబటి సాయి కుమార్.
- మలుగ మాధవి వెంకటేశం.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 14....** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్లు లా ఆధ్వర్యంలో, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సురకంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా సహాయ కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్,జిల్లా కోశాధికారి బుంగమట్ల జయ సమక్షంలో, వలిగొండ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా అరూరు గ్రామ ఉపసర్పంచి గోడ్డేటి సత్యం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు, అధ్యక్షులుగా ఎన్నికైన వారిని జిల్లా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు, ఉపాధ్యక్షులుగా వద్దేమాన్ దేవేందర్, పెద్ద బోయిన చంద్రకళ శ్రీనివాస్, ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా వేములకొండ ఉపసర్పంచి అంబటి సాయికుమార్,మల్లె పెల్లి ఉపసర్పంచ్ మలుగు మాధవి వెంకటేశం ఎన్నికైనారు, కార్యనిర్వహక అధ్యక్షులుగా మీసాల నరేష్, కార్యదర్శిగా పల్లపు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా కుసంగి రాములు, కోశాధికారిగా ప్రశాంత్, గౌరవ సలహాదారులుగా, సల్ల ఐలయ్య, బి శ్రీనివాస్,రావుల పద్మా రెడ్డి ధనలక్ష్మి,పసల బాలస్వామి, ఈ సమావేశ తీర్మాన సభలో ఎన్నికైనారు, ఎన్నికైన అధ్యక్షులు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఉప సర్పంచ్లకు చెక్ పవర్ ఇవ్వాలని మినిమం ప్రతినెల 5000 రూపాయలు వేతనం ఇవ్వాలని మీడియా ద్వారా మాట్లాడినారు.

## వార్డ్ కౌన్సిలర్ మా మోర ను అలకించండి

- మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం ప్రధాన రహదారిపై గుంత తవ్వి మరిచిన అధికారులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- వాహనా దారులు, మరియు ఆటోలు మరియు సైకిల్ పై వెళ్తున్న చిన్న పిల్లల ప్రమాదాలకు కారకులు ఎవరు?



**సి కె న్యూస్ ప్రతినిది గద్వాల పట్టణం:-** గద్వాల పట్టణ కేంద్రంలోని 16వ వార్డు ఉన్న నవరంగ్ టాకిష్ వెళ్లే ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్ వేయడం కోసం రోడ్డును తవ్వేశారు. కానీ పైప్ లైన్ వేయలేదు గుంత పూడ్చలేదు. ఆ రోడ్డుపై ఆ గుంత ఉండటంతో వాహనదారులు భయభ్రాంతులకు గురై కింద పడిపోతున్నారు. సైకిల్ లపై వెళ్తున్న విద్యార్థులు కూడా కింద పడడం జరుగుతున్నది. కావున 16వ వార్డ్ కౌన్సిలర్ స్పందించి.. వచ్చిపోయే వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలుగా మిషన్ భగీరథ పైప్లైన్ వేసి త్వరగా రోడ్డును పూడ్చాలని వాహనదారులు కోరుకుంటున్నారు లేకపోతే ఆ రోడ్డుని పూర్తిగా మట్టి వేసి కప్పి పైప్లైన్ వేసేటప్పుడు మరి మట్టిని తొలగించి పైప్లైన్ వేయగలరని కాలనీవాసులు మరియు వాహనదారులు కౌన్సిలర్ ని కోరుకుంటున్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే పీడియట్ కేసు నమోదు చేయాలి...




- మార్క్ పేడ్ మొక్కజొన్నల డబ్బులు ఖాతాలో జమ చేయాలి..
- రైతులకు యూరియా ముందస్తుగా నిలవలు చేయాలి..
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు తయారు చేసే కంపెనీల పై ఆంక్షలు విధించాలని గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై పీడియట్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రాయల వీరయ్య భవనం లో పార్టీ మండల కమిటీ సమావేశంలో తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఎక్కువ శాతం నకిలీ విత్తనాలు తయారు చేసి రైతుల్ని నిలువున ముంచేస్తున్నారని గతంలో నాసిరక విత్తనాలు నాటడం దిగుబడి రాక రైతుల పూర్తిస్థాయిలో నష్టపోయి పురుగులు కీటకాలు ఎక్కువగా ప్రత్యక్షమై పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నాసిరకం కంపెనీలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు అంతే కాకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయితున్న కానీ మొక్కజొన్నలు అమ్ముకున్న రైతులు ఖాతాలలో డబ్బులు తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత సీజన్లో రైతులు యూరియా కొరకు చాలా అవస్థలు పడిన పరిస్థితి చూశామన్నారు అలాంటి పరిస్థితి కాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు రైతందానికి ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇస్తేనే ఏ ప్రభుత్వమైనా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుగుల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్. మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి మడుపల్లి కిరణ్ బాబు మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు కాటబత్తిని వీరబాబు లింగం కోటి వాకా సీతారామిరెడ్డి, గడ్డం రమణ కోటేశ్వరరావు నన్నక కృష్ణమూర్తి జల్లేపల్లి పుల్లయ్య రౌతు అప్పారావు ఓబిన బోయిన అచ్చయ్య బల్లి వీరయ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.




- తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేసవి సెలవుల అనంతరం సోమవారం జూన్ 15 నుంచి బడులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం తయారు చేసే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు. దీంతో 2026-27 విద్యా సంవత్సరం అధికారికంగా మొదలవనుంది. ఈ క్రమంలో పేద విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, తీర్లాపురం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తీర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు పలు కీలక చర్యలు చేపడుతున్నారు. స్కూళ్లలో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచేందుకు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇప్పటికే 'బడిబాట' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10 శాతం మేర కొత్త అడ్మిషన్లను పెంచాలని,ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం ప్రభుత్వం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి గ్రామ అభివృద్ధి బాటలో తమ వంతు సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు.

## సంతాప సభలోబిఆర్ఎస్ నాయకులు

- సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.** మండల పరిధిలో ఉన్న గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గుర్రం వెంకట్ రెడ్డి దశదినకర్మలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి సీనియర్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గుర్రం వెంకటరెడ్డి మృతి గానుగుబండ గ్రామానికి తీరని లోటు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండేల్ వెంకట్ రెడ్డి కొండయ్య గూడెం సర్పంచ్ కంటెస్టెడ్ అభ్యర్థి కర్ణం సైదిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలు పరిష్కారమే ధ్యేయం

**సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి**



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** విద్యుత్ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని పరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి తో కలిసి అన్నారు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న శిథిలావస్థలో ఉన్న స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగింది గ్రామంలో విద్యుత్ సమస్యలు ఎక్కడున్నా తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించండి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ లావూరి రమేష్ నాయక్**



**దామరచర్ల సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న వాచ్యతండ గ్రామంలో గ్రామ చరిత్రలో ఒక చిరస్మరణమైన అద్వాంతిక ఘట్టంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం మా యొక్క సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని వాచ్యతండ గ్రామ నివాసి సర్కిల్ ఇన్స్పెక్టర్ లావూరి రమేష్ నాయక్ అన్నారు మన తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అంగరంగ వైభవంగా నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలందరికీ ఒక చిరు కానుకగా ఇవ్వాలని మా కుటుంబ సభ్యుల ప్రత్యేక కృషి అంకితభావం మరియు గ్రామం పై ఉన్న ప్రేమ అనురాగంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహిస్తున్నామని ఇంకా ఆలయ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు రైతులు సహకారం అందించి ఆలయ నిర్మాణం చేసుకుందామని వారు అన్నారు అదేవిధంగా గత కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ ఉద్యోగులు లావూరి మాంజీ నాయక్ దంపతులు ఒక లక్ష 116 లో దాతగా ఇచ్చారని మరియు గ్రామానికి చెందిన లావూరి కిషన్ నాయక్ దంపతులు సిపిఓ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా అందజేశారు గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ సహకరించి ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని రానున్న కొద్ది రోజుల్లోనే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం చేసుకుందామని వారు కోరారు

# సౌత్ జోన్ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో సోనీ బాలాదేవికి స్వర్ణం

సి కె న్యూస్ హైదరాబాద్ :కొంపల్లిలోని పికిల్ బాల్ హబ్ వేదికగా నిర్వహిస్తున్న 2వ సౌత్ జోన్ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్--2026లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ 50ం మహిళల సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు.

టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన సోనీ బాలాదేవి సెమీఫైనల్లో మాధవిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. అనంతరం జరిగిన తుదిపోరులో దీప్తి బాలన్‌ను ఓడించి విజేతగా నిలిచారు.

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే స్వయంగా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం అభినందనీయమని పలువురు క్రీడా ప్రముఖులు పేర్కొన్నారు.

డాక్టర్ సోనీ బాలాదేవి సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులు, ఉద్యోగులు, అధికారులు, మహిళలు సహా అన్ని వర్గాల క్రీడాభిమానులకు స్ఫూర్తిదాయకమని క్రీడాభిమానులు



హర్షం వ్యక్తం చేశారు. క్రీడల పట్ల అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చనే సందేశాన్ని ఆమె మరోసారి చాటిచెప్పారని వారు అభిప్రాయపడ్డారు.

## నాగులవంచ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు మరియు ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఎల్ఈడీ వీధి దీపాలను నాగులవంచ పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసారు.గ్రామంలో రాత్రి వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భద్రతా పరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సర్పంచ్ నారగని రాంబాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని, గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్, కార్యదర్శి చిరంజీవి,వార్డ్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిర్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బండి రమాదేవి భర్త రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యముతో మృతి చెందగా, మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆదివారం నాడు పరామర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీసీ స్టూడెంట్స్ యూనియన్ ఓయూ అధ్యక్షుడు గోద రవీందర్, మరీదు మధు,తదితరులు బండి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, బండి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ అభివృద్ధికి సొంత ఇంటి స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి దానం చేయడం ఎంతో అభినందనీయం. సామాజిక కార్యక్రమాల్లో చేసిన సేవలను స్మరించుకుంటూ... నివాళులు అర్పించారు.

## నేడు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ డయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం. మరియు వాసన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి .చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ మరియు యువజన కాంగ్రెస్, సహకారంతో ..ఆశ్రయ సేవా సొసైటీలి వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినం సందర్భంగా తల సేమియా తో బాధపడుతున్న చిన్నారుల కొరకు,మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ రక్తదాన శిబిరం నేడు15/6/2026 ఉదయం 9 గంటల నుండి స్థలం చింతకాని ప్రభుత్వ ప్రాథమిక హాస్పటల్ ఎదురుగా ఏపీజీబీ బ్యాంకు పక్కన ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున జోన్ ఇన్చార్జిలు, సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు,గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు, యువకులు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా మనవి.

మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, కన్నెబోయిన గోపి యాదవ్, అధ్యక్షులు మండల కాంగ్రెస్ కమిటీ చింతకాని, మరియు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమూర్తి రామకృష్ణ (=ఖ)

## నేడు సోమవారం నుంచి బడులు ప్రారంభం కానున్నాయి

**పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం తయారు చేసే విషయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య సూచించారు**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈ నెల 15 వ తారీఖున స్కూల్స్ ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గ్రామ 10 వ వార్డు మెంబర్ శ్రీమతి తూములూరి పద్మావతి గారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామంలోని హైస్కూల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ లో ఉన్న గదులను శుభ్రపరుస్తూ హైస్కూల్ గ్రౌండ్లో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలు పేరుకుపోయిన చెత్తచెదరాన్ని



గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగిస్తున్న దృశ్యం ఈ కార్యక్రమం తో హైస్కూల్ ప్రాంగణమంతా ఎంతో అందముగా పరిశుభ్రంగా కనిపిస్తున్న దృశ్యం దీంతో గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు

## పెద్ద చెరువులో చేపల వలలో చిక్కిన ముసలి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్:జోగులాంబ గద్వాల జిల్లా తిమ్మాపూర్ గ్రామంలోని సొసైటీ చెరువులో చేపలకు వలవేసి మత్స్యకారులు పడుతున్న క్రమంలో వలలో ముసలి చిక్కుకోవడంతో సొసైటీ నెంబర్ తిమ్మాపూర్ నారాయణ నాయుడు చిక్కుకున్న ముసలి అప్పగించేందుకు స్థానిక పోలీస్ శాఖ, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేసినట్లు నారాయణ నాయుడు తెలిపారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి



జూన్ 14 (సీ కే న్యూస్) చేగుంట:ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన, చేగుంట మండల్ పులిగుట్ట తాండ కు చెందిన మాలోతు సోనీ, వయస్సు (50) భర్త కాశిరాం కులం లంబాడి, వృత్తి వ్యవసాయం తన భర్తతో, సోనీ గొడవపడి మనస్థాపం చెంది ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి మరణించారు, ఈ విషయంలో మృతురాలి భర్త మాలోత్ కాశీరాం తండ్రి బావ్ సింగ్, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

## మల్దకల్ మండల కేంద్రంలోని ఎ.X.= తో ప్రతి దీూూ ఏజెంట్ జాగ్రత్తగా ఉండాలి....



సీకే న్యూస్ జోగులాంబ గద్వాల ప్రతినిధి బోయ కిష్టన్న. గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మల్దకల్ మండల స్థాయి సభ్యత్వ నమోదు బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై, దీూూ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఐ.శేఖర్ నాయుడు మాట్లాడుతూ....ఎస్ఐర్ (ఎ. X. =)విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.బీజేపీకి అనుకూలంగా లేనిచోట ఓట్లు తొలగించే ప్రమాదం ఉన్నదని,ఇప్పటివరకు ఎస్ఐఆర్ జరిగిన రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లు గల్లంతైన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నెలలో ప్రారంభమయ్యే ఎస్ఐర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ కార్యకర్త బూత్ లెవల్ ఏజెంట్గా ప్రతి బూత్ పరిధిలో ఓటర్లను కాపాడుకోవాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ దొంగ ఓట్లను వేయించే పరిస్థితి ఉన్నదని,లి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డబుల్ ఓట్లను ఏరివేయడంతో పాటు ఏదో ఒక చోట ఓటు హక్కు ఉండేలా చూడాలని తెలిపారు...

ఈ కార్యక్రమంలో దీ=ూ సీనియర్ నాయకులు. నాగర్ దొడ్డి సర్పంచ్ సత్యనా,వీరేష్ గౌడ్, జార్జి,హనుమంత్ గోవిందు, రమేష్, తిరుమలేష్ శివ గోపాల్,బి తిరుమలేష్, మదిలేటి,పరుశరాముడు రజినీబాబు, వీరేష్,(తీఎజూ),రాజు, హరినాథ్,పెద్దపల్లి మదిలేటి, ,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## పెనుగంచిప్రోలు అమ్మవారి దర్శనం చేసుకున్న చింతకాని సర్పంచ్

మనోహర్ బాబు యూత్ సభ్యులు ....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనం చేసుకున్న మనోహర్ బాబు యూత్ సభ్యులు...

ఆదివారం ఉదయం 10:30 గంటలకు చింతకాని నుండి పెనుగంచిప్రోలు కు వెళ్లిన మనోహర్ బాబు యూత్ సభ్యులు అమ్మవారిని దర్శనం చేసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి అమ్మ వారి ప్రసాదం అందరికి అందజేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, మాజీ సొగునిటీ సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహన్ రావు, ఎ౧ జానిమియా, బండి శ్రీను,కిలారు బాబురావు, కోలా నాగేశ్వరరావు,మనోహర్ బాబు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వలిగొండ మండలం ఉప సర్పంచుల ఫోరం సెక్రటరీగా అంబటి సాయికుమార్ ఏకగ్రీవ ఎన్నిక.

- కార్యదర్శులుగా అంబటి సాయి కుమార్.
- మలుగ మాధవి వెంకటేశం ఏకగ్రీవ ఎన్నిక.
- ఉపాధ్యక్షులుగా వడ్డేమాన్ దేవేందర్ పెద్ద బోయిన చంద్రకళ శ్రీనివాస్ ఏకగ్రీవఎన్నిక.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 14....యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్లు లా ఆధ్వర్యంలో, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సురకంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా సహాయ కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్,జిల్లా కోశాధికారి బుంగమట్ల జయ సమక్షంలో, వలిగొండ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా అరూరు గ్రామ ఉపసర్పంచి గోడ్డేటి సత్యం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు, అధ్యక్షులుగా ఎన్నికైన వారిని జిల్లా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు, కార్యదర్శిగా వేములకొండ ఉపసర్పంచి అంబటి సాయికుమార్,మల్లె పెల్లి ఉపసర్పంచ్ మలుగు మాధవి వెంకటేశం ఎన్నికైనారు, ఉపాధ్యక్షులుగా వడ్డేమాన్ దేవేందర్,పెద్ద బోయిన చంద్రకళ శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక, కార్యనిర్వాహక అధ్యక్షులుగా మీసాల నరేష్, కార్యదర్శిగా పల్లపు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా కుసంగి రాములు, కోశాధికారిగా ప్రశాంత్, గౌరవ సలహాదారులుగా, సల్ల ఐలయ్య, బి శ్రీనివాస్,రావుల పద్మా రెడ్డి ధనలక్ష్మి,పసల బాలస్వామి, ఈ సమావేశ తీర్మాన సభలో ఎన్నికైనారు, ఎన్నికైన అధ్యక్షులు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఉప సర్పంచ్లకు చెక్ పవర్ ఇవ్వాలని మినిమం ప్రతినెల 5000 రూపాయలు వేతనం ఇవ్వాలని మీడియా ద్వారా మాట్లాడినారు.

## షైజా ఫుడ్ కోర్టు ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:** స్థానిక బైపాస్ రోడ్డులోని గల వజ్రా టీవీఎస్ షోరూం పక్కన షాజ ఫుడ్ కోర్టులు ఆదివారం నాడు మధ్యాహ్నం కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అంతకుముందు తుమ్మల యుగంధర్ కి పుష్పగుచ్చం ఇచ్చి సాధారణంగా మొహమ్మద్ షారుక్ స్వాగతం పలికి తదనంతరం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ షైజా ఫుడ్ కోర్టు మునుముందు ఎంతగానో డెవలప్ కావాలని అదేవిధంగా ఈ షాపు దిన దినం అభివృద్ధి చెందాలని ఖమ్మం ప్రజలు ఇక్కడికి వచ్చి వీరి సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమాశీలో ముహమ్మద్ ఆశిరఫ్,ముహమ్మద్ షారుక్, వేముల వెంకట్, షేక్ ఖదీర్, మొహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ సమీ, నల్లమల వేణు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సింగరేణిలో దోపిడి పై సమగ్ర దర్యాప్తు జరగాలి

- రూ.1,600 కోట్ల గల్లంతుపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి కమిషన్ వేయాలి
- సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధుల మళ్లింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఈ బాగోతాన్ని ప్రధాని మోదీ, అమిత్ షా దృష్టికి తీసుకెళ్తా
- బీజేపీ జాతీయ నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం** సింగరేణి సంస్థలో చోటుచేసుకున్నట్లు భావిస్తున్న భారీ అక్రమాలు, నిధుల మళ్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉన్నతస్థాయి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసి వాస్తవాలను ప్రజల ముందుంచాలని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని, తద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.1,600 కోట్లకు పైగా భారీ గండి పడిందన్న ఆరోపణల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపించి తీరాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై నిష్పాక్షిక విచారణకు ఆదేశించి తమ ప్రభుత్వ పారదర్శకతను నిరూపించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో కొత్తగూడెంలో చేపట్టిన సింగరేణి క్వార్టర్ల నిర్మాణం, కిష్టారం గ్రామ సమీపంలోని సైలో బంకర్ నిర్మాణం, గనుల కేటాయింపులతో పాటు పలు ప్రాజెక్టుల అప్పగింతలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలపై తాము గతంలోనే తీవ్ర స్థాయిలో పోరాటాలు చేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల ప్రాణాలు, రాష్ట్ర సంపదతో కొందరు ప్రభావశీల వర్గాలు చెలగాటం ఆడుతున్నాయనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటన్నింటినీ పూర్తిగా నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. కేవలం బొగ్గు, నిర్మాణాల్లోనే కాకుండా సింగరేణి సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ), డీఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్) నిధుల వినియోగంలోనూ భారీ స్థాయిలో గోల్‌మాల్ జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ నిధులను ఏయే ప్రాజెక్టులకు ఖర్చు చేశారు, ఎక్కడికి మళ్లించారు అనే పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన పట్టుబట్టారు.

సింగరేణి కార్మికుల కఠోర శ్రమతో నిర్మితమైన ఈ ప్రజా సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కుంభకోణంపై వస్తున్న ప్రతి ఆరోపణపైనా నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో సింగరేణి వ్యవహారంపై జాతీయ స్థాయిలోనూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతానని, అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను స్వయంగా కలిసి సింగరేణికి సంబంధించిన అన్ని ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని కోరనున్నట్లు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడించారు.

## వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించిన లింగరాజుపల్లి నాయకులు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బత్తిని సహదేవుని అధిష్టానం మరియు ఎమ్మెల్యే సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులు బత్తినిసహదేవుని ఈరోజు లింగరాజుపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడిగ నరసింహ సమక్షంలో మాజీ ఎంపీటీసీ బొడిగె సాయిలు మారమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు యువకులు పాల్గొని శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపినారు.

# కానోయిూ లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు




**సి కె న్యూస్ ప్రతినిది:**రాయపూర్ లో 12 నుండి 14 జూన్ వరకు జరిగిన 36వ కానోయిూ స్ప్రింట్ జూనియర్ మరియు సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ లో

500 మీటర్ల కానోయిూ విభాగంలో సింగిల్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన జాస్విక మరియు 500 మీటర్లు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడాకారిణి లు జాస్విక మరియు అనూష...

స్పోర్ట్స్ అథారిటీ కోచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న ఈ క్రీడాకారునిల విజయం పట్ల రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ పార్టీ చైర్మన్ శివసేనరెడ్డి ఎండి డాక్టర్ సోనీ బాల దేవిలు అభినందనలు తెలియజేశారు

# కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కోట్టాలి..

**మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు....**



**సి కే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పై మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ లోకేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు... ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి,ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల (దీూూ) పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను, ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ ( ూ×=) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు... ఈ శిక్షణ సదస్సులో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోగ్గుల శ్రీనివాసరెడ్డి,చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య,సూరంశెట్టి కిశోర్, చిట్టిబాబు,క్రిష్ణ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## నేడు సోమవారం నుంచి స్కూల్స్ ప్రారంభం కానున్నాయి

- సర్పంచ్ రామచంద్రరావు మరియు సెక్రెటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో స్కూలును పరిశుభ్రం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- చిన్నమండవ నందు గ్రామ సర్పంచ్ శ్రీ పర్సా రామచంద్ర రావు పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ ప్రోత్సాహం మరియు చొరవతో పంచాయతీ వర్కర్లు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నారు.విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయం. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న సర్పంచ్ కి మరియు పంచాయతీ వర్కర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేసిన హెచ్ఎం రాంబాబు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానంపై మాల సంఘాల ఆందోళన




**జూన్ 14 (సి కే న్యూస్) చేగుంట :** తెలంగాణలో 2025 ఏప్రిల్ 14 నుంచి అమలులోకి వచ్చిన ఎస్సి సబ్-క్లాసిఫికేషన్ రోస్టర్ విధానం మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని డాక్టర్ ఎం.ఎఫ్. గోపినాథ్ ఆరోపించారు. ఆదివారం మెదక్ పట్టణ కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్లో ఎం సి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....

100 పాయింట్ల రోస్టర్‌లో ఎస్సి గ్రూప్-××× (మాల)కు మొదటి అవకాశం 22వ పాయింట్ వద్ద మాత్రమే ఉండటంతో, 22 పోస్టుల కంటే తక్కువ ఉన్న నియామకాలలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. చిన్న శాఖలు, చిన్న నోటిఫికేషన్లలో మాలలకు అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నాయని పేర్కొన్నారు.

ఇప్పటికే టీఎస్ఆర్టీసి డ్రైవర్లు, శ్రామిక్, సూపర్వైజర్, గ్రూప్-4 వంటి నాలుగు నియామకాల్లోనే మాల కమ్యూనిటీకి 264కిపైగా పోస్టులు నష్టపోయినట్లు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో ప్రతి నియామకంలో సైక్లిక్ రోస్టర్ అమలు చేయాలని, అన్ని శాఖల్లో 100 పాయింట్ల రోస్టర్‌ను తప్పనిసరి చేయాలని, జిల్లా వారీ కాకుండా రాష్ట్ర స్థాయి సింగిల్ రోస్టర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 22వ పాయింట్ సమస్యను పరిష్కరించి, కోల్పోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మల కోఆర్డినేషన్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గోపీనాథ్ , మాజీ మంత్రి దేవయ్య , శకుంతల , వెంకయ్య , డా. తిరుపతయ్య , జెల్ల సుధాకర్ , ప్రొఫెసర్ వెంకటదాస్ , హైకోర్టు న్యాయవాది పద్మారావు ,

వివిధ సంఘాల నాయకులు శంకర్ ,కల్లూరి సంజీవ్ , దుబాసి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్మట్ పల్లి గ్రామంలో ఏఈఓ లక్ష్మికి ఘన సన్మానం




**- సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ మరియు పాలకవర్గం ఘన సన్మానం**


**టేక్మాల్ జూన్ 14 సి కే న్యూస్** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బొడ్మట్ పల్లి గ్రామ వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ)గా సుమారు 8 సంవత్సరాల పాటు విశేష సేవలందించిన లక్ష్మి బదిలీపై ఇతర ప్రాంతానికి వెళ్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ గ్రామ పాలకవర్గంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామ పెద్దలు వారి సేవలను కొనియాడుతూ శాలువాలు సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతులకు అందించిన సేవలు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. లక్ష్మి గారు తమ విధి నిర్వహణలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష కృషి చేశారని గ్రామస్థులు అభినందించారు. వారి భవిష్యత్ కార్యజీవితంలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏఈఓ లక్ష్మి గారిని గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు సన్మానించిన ఘనంగా సన్మానించారు.

## సంపాదకీయం

# పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు. మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యుబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోకసభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది. సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడివడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది. ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పన్నిస్తుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పీలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు? ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది. ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు. ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి? ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు? ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం. గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి. అయితే ఈ విషయంలో బాధ్యత పూర్తిగా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని భావించడం సరికాదు. ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ వ్యక్తిగత అహాలను పక్కన పెట్టి కుటుంబ ఆసక్తులు, స్వల్పకాలిక ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతీయ పక్షాలూ తమ వైయక్తిక ఆకాంక్షలను విశాల జాతీయ రాజకీయ లక్ష్యాలకు లోబరిచినప్పుడు మాత్రమే శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు మాత్రమే ప్రతిపక్షం.. బీజేపీ వ్యతిరేక శక్తుల సమాహారం స్థాయి నుంచి ఒక సువ్యవస్థిత రాజకీయ ప్రత్యామ్నాయంగా రూపొందగలదు. ఇది మనలను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకువస్తుంది. బీజేపీకి ప్రధాన భావజాల సవాల్‌దారుగా రాహుల్ ప్రజల దృష్టిలో ఉన్నారు. గత పది సంవత్సరాలకు పైగా నిరంతర రాజకీయ దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడిన రాహుల్ ప్రతిపక్షానికి ఒక పదునైన సైద్ధాంతిక బలాన్ని సమకూర్చడంలో సఫలమయ్యారు. అయితే బీజేపీ వ్యతిరేక భావజాల శక్తిగా ఉండడమే సరిపోదు. ఎందుకని? ఒక వ్యక్తి కేంద్రంగా కాంగ్రెస్‌ను పునర్నిర్మించలేము. కాంగ్రెస్‌కు ఇప్పుడు అనుభవజ్ఞులైన ప్రాంతీయ నాయకులు, యువ నేతలు, సంస్థాగత సామర్థ్యం, విభిన్న రాజకీయ పక్షాలతో సర్దుకుపోయేందుకు మరింత సుముఖత చూపే విశాల వైఖరి చాలా అవసరం. మరీ ముఖ్యంగా అందరినీ కలుపుకుపోగల రాజకీయపక్షంగా వ్యవహరించడంలో తన స్వతస్సిద్ధ సామర్థ్యాన్ని మళ్లీ చూపాలి. 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒక పెద్ద తప్పు చేశాయి. తమ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో స్పష్టంగా ప్రకటించకపోవడమే ఆ ఘోర తప్పిదం. ఒక విశ్వసనీయ ఉమ్మడి నాయకత్వ నిర్మాణాన్ని సృష్టించడంలో వైఫల్యానికి అదొక తార్కాణం. ఇటీవలి భారత రాజకీయాలలో ఒక గొప్ప సంభావ్యతగా మిగిలిపోయిన నేత నితీశ్ కుమార్. ఆయన రాజకీయ ప్రస్థానం 'ఒకవేళ అలా జరిగి ఉంటే' అన్న ఆసక్తికరమైన ప్రశ్నగా మిగిలిపోయింది. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు తమ ఆకాంక్షలను పక్కన పెట్టి నితీశ్‌ను కూటమి కన్వీనర్‌గా ప్రకటించి, ఆయన నాయకత్వానికి సాధికారత కల్పించి ఉంటే అద్భుతం జరిగి ఉండేది కాదూ? చరిత్ర చాలా అరుదుగా మాత్రమే రెండో అవకాశాన్ని కల్పిస్తుంది. 2029 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా

# యుద్ధం మధ్యలో వాలిన 'పెట్టుబడి' రాబందులు!



మార్క్సిస్ట్ దృష్టికోణంలో యుద్ధం అనేది అనుకోకుండా అకస్మాత్తుగా జరిగేది కాదు. పెట్టుబడిదారీ విధానం విస్తరణలో అది ఒక దశ. మార్కెట్లు స్తంభించిపోయినప్పుడు, 'పెట్టుబడి' కొత్త ప్రాంతాలను వెతుక్కుంటుంది. ఆ సందర్భంలో రాజ్యం, కార్పొరేట్ సంస్థలు తమ వర్గ ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాయి. ప్రజలకు యుద్ధం అంటే మరణం. కానీ, పెట్టుబడికి అది లాభం. రాజ్యానికి అది నియంత్రణ సాధనం. రాజకీయ నాయకులకు అది భవిష్యత్తు అవకాశాలకు మార్గం. ఇప్పటి రోజుల్లో యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు. అది స్టాక్ మార్కెట్లలో, రక్షణ ఒప్పందాల్లో, డేటా సెంటర్లలో, చమురు మార్కెట్లలో, డిజిటల్ ప్లాట్‌ఫాంలలో కూడా జరుగుతుంది. అందుకే యుద్ధం కేవలం విధ్వంసమే కాదు; కొన్ని కార్పొరేట్ సంస్థలకు, కొందరు వ్యక్తులకు అది బంగారు అవకాశాలను తెరిచిపెట్టే ద్వారం! ఒకవైపు ఇరాన్ పైన బాంబులు పడుతూ ఉంటే, మరోవైపు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఆయుధ తయారీ కంపెనీల షేర్లు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. యుద్ధం నుంచి ఎవరు లాభపడుతున్నారనే విషయాన్ని అర్థం చేసుకోకుండా, శాంతి గురించి జరిగే ఎటువంటి చర్చలైనా అసంపూర్తిగానే ఉంటాయి. యుద్ధంలో ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడిపోతారన్న దానికంటే, యుద్ధం వల్ల ఎవరు ధనవంతులు అవుతున్నారన్నది అత్యంత కీలకం. యుద్ధం కొందరికి లాభసాటి వ్యాపారం. 'క్షిపణులు' వారికి ఆయుధాలు మాత్రమే కాదు; అవి వారికి ప్రభుత్వ కాంట్రాక్టులు, రాజకీయ ఎదుగుదలకు నిచ్చెనమెట్లు. యుద్ధం ఎంతకాలం కొనసాగితే వారికి అంత లాభం. అందుకే ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలో యుద్ధం దౌత్యపరమైన వైఫల్యం కాదు. అది ప్రణాళికాబద్ధమైన, లాభాలను ఆర్జించే ఆర్థిక వ్యవస్థలో భాగం. ఏ యుద్ధం నుంచైనా ఎక్కువ లబ్ధి పొందేవారు--అధికార కేంద్రాలపై పట్టున్నవారు, ఆ పట్టును యుద్ధకాలంలో తమ ప్రైవేట్ ఆస్తుల పెరుగుదలకు, ఆర్థిక సామ్రాజ్యాల విస్తరణకు ఉపయోగించుకోగలిగినవారు మాత్రమే. దీనికి మంచి ఉదాహరణ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుటుంబం. తండ్రి యుద్ధాన్ని ప్రారంభిస్తాడు, కొడుకులు సొమ్ము చేసుకుంటారు. డోనాల్డ్ ట్రంప్ ఇద్దరు కుమారులు--డోనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్ ఇటీవల బాగా వార్తల్లోకి ఎక్కారు. ఇరాన్‌తో యుద్ధంలో మునిగి ఉన్న గల్ఫ్ దేశాలకు 'డ్రోన్ ఇంటర్‌సెప్టర్'లను విక్రయిస్తున్న ఒక డ్రోన్ తయారీ కంపెనీతో వీరిద్దరికీ సంబంధం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈ డ్రోన్లు ఇరాన్ దాడులను సమర్థంగా ఎదుర్కొంటున్నట్టు చేసే ప్రచారంలో భాగంగా గల్ఫ్ దేశాలలో ఈ కంపెనీ డ్రోన్ల ప్రదర్శన నిర్వహించింది. ఈ కంపెనీతో ట్రంప్ సోదరులు చేసుకున్న ఒప్పందం వల్ల, కంపెనీలో వాటాలతో సహా వారు భారీగా లాభం పొందారు. యుద్ధం ద్వారా భారీగా లాభం పొందిన అమెరికన్ అధ్యక్షుల కుటుంబాల్లో డోనాల్డ్ ట్రంప్ కుటుంబం మొదటిది అని వైట్‌హౌస్ లాయర్ రిచర్డ్ పెయింటర్ వ్యాఖ్యానించారు. ట్రంప్ కుటుంబం తన వ్యాపార వ్యూహాన్ని కూడా మార్చుకుంది. హోటళ్లు, గోల్ఫ్ కోర్సెస్ మాత్రమే గాక, వారిప్పుడు క్రిప్టో కరెన్సీ, రాకెట్ స్పేర్ పార్టులు, అత్యంత శక్తిమంతమైన విండ్ టర్బైన్లు, రోబోట్లు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఇరాన్‌పై దాడి ప్రారంభానికి పదకొండు రోజుల ముందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే ఇజ్రాయెల్‌కు చెందిన డ్రోన్ కంపెనీలో ఎరిక్ ట్రంప్ పెట్టుబడులు పెట్టారు. అమెరికా సైనిక ఖర్చులు, డ్రోన్ల యుద్ధ ఖర్చుల పెంపుదల తదితర విషయాలను ఆ దేశ అధ్యక్షుడైన వారి తండ్రి ట్రంప్ నిర్ణయిస్తూ ఉంటాడు. కుమారుడేమో పెంటగాన్ కాంట్రాక్టులతో కూడిన డ్రోన్ల యుద్ధ కంపెనీలలో పెట్టుబడులు పెడుతుంటాడు. ఎరిక్ ఒక్కరే కాదు, డోనాల్డ్ ట్రంప్ జూనియర్ కూడా మరో డ్రోన్ కంపెనీ సలహామండలిలో చేరారు. ఈ విధంగా, మిలిటరీ టెక్నాలజీ రంగంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బలంగా తిష్ఠ వేశారు. ఆధునిక యుద్ధంలో టెక్నాలజీ కంపెనీల పాత్ర వేగంగా పెరిగింది. ఒకప్పుడు కేవలం సంప్రదాయ రక్షణ సంస్థలకే లాభం వచ్చేది; ఇప్పుడు సిలికాన్ వ్యాలీ కంపెనీలు కూడా ఇందులో ఉన్నాయి. డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంల ద్వారా యుద్ధంలో కీలకపాత్ర పోషిస్తున్న కంపెనీలు భారీగా లాభాలు పొందుతున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత వాటి షేర్ల విలువ కూడా విపరీతంగా పెరిగింది. యుద్ధ ఆర్థిక వ్యవస్థలో టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలను రక్షణ విభాగాలతో కలిపి ఉపయోగిస్తున్నాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడులు ఈ రంగంలోకి వెళ్తున్నాయి.

యుద్ధం కేవలం కంపెనీలకే కాదు; ప్రభుత్వాలకు కూడా లాభదాయకం. పాలకులు తమ రాజకీయస్థితిని మెరుగుపరచుకోడానికి యుద్ధాన్ని వాడుకుంటారు. దేశీయ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి యుద్ధం ఉపయోగపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

చరిత్రంతా ఇదే జరుగుతోంది. యుద్ధం వల్ల ధనిక దేశాలు మరింత ధనికంగా మారతాయి; పేద దేశాలు మరింత పేదవి అవుతాయి. మరి అసలు ప్రశ్న, ప్రపంచశాంతి? యుద్ధం ఒక వ్యాపారంగా విలసిల్లుతున్నంత కాలం ప్రపంచశాంతి కలగానే మిగిలిపోతుంది.

# నదుల అనుసంధానం... తెలంగాణ హక్కులకు విఘాతం

నదుల అనుసంధానమనే ముసుగులో కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలు గోదావరి, కృష్ణా జలాలలో తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన వాటాను దెబ్బతీసే ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ గట్టిగా కొట్లాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహిత వైఖరి అవలంబించడం విచారకరం. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణలో అలసత్వం ప్రదర్శిస్తే, అది చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుంది. తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జల ద్రోహాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు.

గోదావరి నుంచి ఏకంగా 200 టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుగా గోదావరి--బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదిస్తే దీన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. 80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా పరీవాహక ప్రాంతానికి మళ్లిస్తే జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔణు) అవార్డు ప్రకారం తెలంగాణకు 45 టీఎంసీల మేర అదనపు నీటి హక్కులు సంక్రమిస్తాయని స్పష్టం చేస్తూ పోరాటం సాగించింది. బీఆర్ఎస్ నిరంతర ఒత్తిడితో బనకచర్ల ప్రాజెక్టు పేరును మార్చి 'నల్లమల సాగర్'గా ప్రకటించినా, అసలు ఉద్దేశంలో మార్పు రాలేదు. ఈసారి కృష్ణానదిలో కలపకుండా గోదావరి జలాలను నేరుగా నల్లమల సాగర్‌కు తరలించే ప్రయత్నం చేశారు. గోదావరిలో 'మిగులు జలాలు' ఉన్నాయనే వాదననే ప్రశ్నిస్తూ, ప్రాజెక్టు నిర్మాణంపై బీఆర్ఎస్ నిలదీసింది. నికర జలాల కేటాయింపులు లేకుండా బనకచర్ల--నల్లమల సాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగకపోవడంతో, ఇప్పుడు అదే లక్ష్యాన్ని 'గోదావరి--కావేరి నదుల అనుసంధానం' అనే కొత్త ముసుగులో అమలు చేయాలనే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.


నదుల అనుసంధానం అంశంపై జరిగిన అనేక చీఔణూ సమావేశాల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున ఇరిగేషన్ మంత్రిగా నేను పాల్గొన్నాను. కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తరఫున అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలియజేశాం. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తి స్థాయి అనుమతులు, అమలు జరిగాకే నదుల అనుసంధానం గురించి చర్చించాలని స్పష్టంగా చెప్పాం. అంతేకాదు, నదుల అనుసంధానం ద్వారా తరలించే జలాల్లో కనీసం 50శాతం వాటా తెలంగాణకు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాం. అలాగే ఈ అనుసంధాన ప్రక్రియను తెలంగాణలోని ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ నుంచి నాగార్జునసాగర్ వరకు చేపట్టాలని గట్టిగా వాదించాం. నదుల అనుసంధానం ఫలాలు తెలంగాణ ప్రాంతానికి దక్కాలని పోరాడినం. గత ప్రతిపాదనల్లో సమ్మక్క సాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి నదుల అనుసంధానం చేపట్టాల్సి ఉండగా, ఇప్పుడు తెలంగాణను పూర్తిగా పక్కనపెట్టి పోలవరం--నల్లమల సాగర్--గ్రాండ్ ఆనికట్ మార్గాన్ని ప్రతిపాదించారు. దీంతో ఈ నదుల అనుసంధాన ప్రాజెక్టులో తెలంగాణకు ఎలాంటి భాగస్వామ్యం లేకుండా పోయింది. రెండో అంశం.. నదుల అనుసంధాన ప్రాజెక్టుకు అంగీకరిస్తే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు ఏపీ నుంచి ఎన్ఓసీ తెస్తానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అయితే ఇది తెలంగాణకు దక్కాల్సిన గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. 90 టీఎంసీల పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు అవసరమైన నీటిని నాటి కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఇందులో 45 టీఎంసీలు మైనర్ ఇరిగేషన్, మరో 45 టీఎంసీలు పోలవరం ద్వారా గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లోకి మళ్లించడం వల్ల తెలంగాణకు హక్కుగా లభించాల్సిన వాటా. ఈ అంశంపై ట్రిబ్యునల్ తీర్పు కూడా త్వరలో వెలువడనుంది. మొత్తంగా తెలంగాణకు 700కు పైగా టీఎంసీల కృష్ణా నీళ్లు వాటాగా వస్తాయి. ఇలాంటి సమయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలకు ఒప్పుకున్నా ట్రిబ్యునల్ ద్వారా మనకు దక్కే నీటి వాటాలో కోత పడుతుంది. మూడో అంశం.. పాలమూరు ప్రాజెక్టుకు ఏపీ ఎన్ఓసీ ఇవ్వాలంటే సమ్మక్క సాగర్‌కు కేటాయించిన 47 టీఎంసీలను ఏపీకి వదులుకోవాలని కేంద్ర జలసంఘం చేత ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించడం విడ్డూరం. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే, గోదావరిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటిలో కోత పడుతుంది. కేసీఆర్ పదేళ్ల పాటు గోదావరిలో 968 టీఎంసీల తెలంగాణ హక్కులు కాపాడారు. ఇందులో 828 టీఎంసీలకు టీఏసీ అనుమతులు, 933 టీఎంసీలకు హైడ్రాలజీ అనుమతులు సాధించారు. పెండింగ్‌లో ఉన్న 140 టీఎంసీలకు టీఏసీ అనుమతులు తేవడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం, ఉన్న నీటి హక్కులను పక్క రాష్ట్రానికి తాకట్టు పెడుతున్నది.

వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేసే విధానం దేశంలో లేదు. అందుకే రూట్ మార్చిన ఏపీ ప్రభుత్వం నికర జలాలు ఉన్నాయని చూపే కుట్ర చేస్తున్నది. అందులో భాగంగా.. గోదావరి--కావేరి అనుసంధాన ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచి పోలవరానికి మార్చడం, పాలమూరు ప్రాజెక్టును సాకుగా చూపి సమ్మక్కసాగర్‌కు కేటాయించిన 47 టీఎంసీలను వేరే దిశకు మళ్లించడం... వంటివి చేస్తున్నారు. దీనికి తోడు గోదావరి--కావేరి అనుసంధానంలో ఏపీ వాటా 45 టీఎంసీలు, పోలవరం లెక్కల్లో మినహాయించిన 15 టీఎంసీలు, కర్ణాటక వాటా 16 టీఎంసీలను ఏపీ వినియోగించేలా మార్పులు చేయడం వంటి ప్రతిపాదనలతో మొత్తం 123 టీఎంసీల గోదావరి నికర జలాలను సమీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వరద జలాల ప్రాజెక్టుగా ఉన్నది నికర జలాల ప్రాజెక్టుగా మారిపోతుంది. గోదావరిలో అనుమతులు రాని 140 టీఎంసీలతో పాటు, ఇంటర్ లింకింగ్ డైవర్షన్‌లో వచ్చే సగం, అంటే 74 టీఎంసీలు మొత్తంగా 213 టీఎంసీలను తెలంగాణ కోల్పోతుంది. తెలంగాణకు అన్యాయం చేస్తూ, ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే లాభం చేకూర్చే ఈ ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు ఎలా అవుతుంది? మేడిగడ్డకు మరమ్మతులు చేయకపోవడం, పాలమూరు ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ప్రదర్శించడం, ఈ వాటర్ ఇయర్‌లో కేవలం 25శాతం కృష్ణా నీటిని మాత్రమే వినియోగించడం కాంగ్రెస్ ద్రోహ వైఖరికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి తెలంగాణ జల హక్కులకు విఘాతం కలిగిస్తుంటే, తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం బాధాకరం. ఏపీ జల దోపిడీని అడ్డుకోవడంలో ముందుండి పోరాటం చేయాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీకి వత్తాసు పలకడం తెలంగాణకు చేస్తున్న తీరని అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గోదావరి--కావేరీ లింక్ ప్రాజెక్టుపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి. అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఏపీ అక్రమ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. గురుదక్షిణ చెల్లించడం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టాలని చూస్తే తెలంగాణ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు.



## అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు..

అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు. రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. తెలుగుతోపాటు తమిళ్ తోపాటు కన్నడ భాషలోనూ సినిమాలు చేసింది. అలాగే బాలీవుడ్ లోనూ నటించింది ఈ బ్యూటీ. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. కాగా రెజీనా సినిమాల్లోకి రాక ముందు చిన్న వయసులోనే ఓ పిల్లల టీవీ ఛానల్ లో యాంకర్ గా చేసింది. 14 సంవత్సరాల వయస్సులో రెజీనా కసాండ్రా ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది. ఆతర్వాత హీరోయిన్ గా మెప్పించింది. ప్రస్తుతం హిందీలో జెట్ అనే సినిమా చేస్తుంది రెజీనా. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఈబ్యూటీకి అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.




## బలమైన సందేశంతో 'అభయ'.. 4 భాషల్లో రిలీజ్!

యోగిత భోసాలె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న మహిళా సాధికారిక చిత్రం 'అభయ'. ఎన్ఎస్ఇ లిస్టింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గ్రాడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాత డా. విమల్ రాజ్ మాథుర్, ఆర్.డి.జి ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ రూపేష్ డి. గోహిల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు యూసఫ్ ముజామ్మిల్ సుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ చూస్తుంటే మహిళా సాధికారితపై రూపొందుతోన్న పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ఇదని అర్థమవుతోంది. ఈ సందర్భంగా గ్రాండియెంటె ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత డా.విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ "'అభయ' కేవలం సినిమా మాత్రమే కాదు..సమాజానికి బలమైన సందేశం. ఈ మూవీ ద్వారా తరతరాలుగా ఎందరికో ప్రేరణగా నిలుస్తోన్న మహిళల శక్తి, పట్టుదలను సెలబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా నాలుగు భాషల్లో రిలీజ్ కానుంది. ఈ రోజు పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. సినిమాకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు. ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత శ్రీ రూపేష్ డి. గోహిల్ మాట్లాడుతూ "'అభయ' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. ఈ మూవీ ఒక అర్థవంతమైన సందేశాన్ని అందించడమే కాకుండా, బలమైన కథనం, అద్భుతమైన నటీనటులతో రూపొందింది. ఈ ప్రేరణాత్మక సినిమాటిక్ అనుభవాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ఈ చిత్రంలో యోగిత భోసాలె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో ఇంకా మోహన్ జోషి, గణేష్ యాదవ్, కమలేష్ సావంత్, అనికేత్ కేల్కర్, రోహిత్ కోకటి, ఉమేష్ బోల్కె, డా.సంజీవ్ కుమార్ పాటిల్, హర్ష్ నికమ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు. అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, 'సలార్ 2' చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## అవకాశాలు ఫుల్లు హిట్లు మాత్రం నిల్లు.. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందఢ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందఢ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల.

ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు.

